# 14th India Japan Annual Summit (19 March 2022; New Delhi)

March 17, 2022

---

## 14వ భారత్-జపాన్ వార్షిక సదస్సు (19 మార్చి 2022; న్యూఢిల్లీ)

మార్చి 17, 2022

1. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు, 14వ భారత్-జపాన్ వార్షిక సదస్సులో పాల్గొనేందుకు 2022 మార్చి 19-20 తేదీల్లో జపాన్ ప్రధాన మంత్రి గౌరవనీయ శ్రీ కిషిడా ఫుమియో న్యూఢిల్లీలో అధికారికంగా పర్యటించనున్నారు. ఈ సదస్సు ఇరు నేతల మధ్య తొలి సమావేశం కానుంది. గతంలో భారత్-జపాన్ వార్షిక సదస్సు 2018 అక్టోబర్‌లో టోక్యోలో జరిగింది.

2. తమ 'ప్రత్యేక వ్యూహాత్మక మరియు అంతర్జాతీయ భాగస్వామ్యం' పరిధికి లోబడి భారత్ మరియు జపాన్ మధ్య బహుముఖ సహకారం నెలకొంది. వివిధ అంశాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించేందుకు, మరింత పటిష్టం చేసుకునేందుకు ఇరు వర్గాలకు ఈ సదస్సు దోహదపడనుంది. అలాగే, ఇండో-పసిఫిక్ ప్రాంతంలోను, దానికి మించిన స్థాయిలోను శాంతి, స్థిరత్వం మరియు సమృద్ధికి సంబంధించి తమ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా ఇరు వర్గాల ప్రయోజనాలు ఇమిడి ఉన్న ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకునేందుకు ఇది తోడ్పడనుంది.

**న్యూఢిల్లీ**
**మార్చి 17, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.